కేతకి హుండీ ఆదాయం రూ.32.98 లక్షలు

ఝరాసంగం, డిసెంబర్ 4: అష్ట తీర్థాల సంగమం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో బుధవారం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు పర్యవేక్షణలో స్వామి వారి హుండీ ఆదాయాన్ని లెక్కించారు. 89 రోజులకుగాను రూ.32 లక్షల 98 వేల 710 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శశిధర్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్రల నుంచి స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు హుండీలో కానుకల రూపంలో వేసిన నగదు, నాణేల లెక్కింపు కార్యక్రమం ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగింది. ఈ లెక్కింపులో ఝరాసంగం ఎస్ఐ నరేశ్, కామారెడ్డి పట్టణానికి చెందిన రాజరాజేశ్వరి సేవా సమితికి చెందిన భక్తులు, అర్చకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి సంగమేశ్వర ఆలయ వార్షికోత్సవాలు

కోహీర్, డిసెంబర్ 4: కవేలి శివారులోని గిరిజా సమేత మహాలింగ సంగమేశ్వరాలయ వార్షికోత్సవాలను దిగ్విజయం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు రాములు కోరారు. నేటి నుంచి మూడు రోజులపాటు నిర్వహించే వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. గురువారం ఉదయం పుణ్యాహవచనం, గణపతి పూజ, గౌరీ పూజ, శిఖర పూజ, ధ్వజారోహణం, 108కలషాలతో శివలింగానికి అభిషేకం నిర్వహిస్తామన్నారు. 6న రుద్రాభిషేకం, మండపారాధన, రుద్ర హోమం, పూర్ణాహుతి ఉంటుందన్నారు. 7న పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవం, పల్లకీసేవ నిర్వహిస్తామన్నారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం ఉంటుందన్నారు. ఉత్సవాలను పురస్కరించుకొని బర్దిపూర్, రంజోల్ ఆశ్రమ పీఠాధిపతుల ప్రవచనాలు ఉంటాయన్నారు.

వరి కొయ్యలు కాల్చొద్దు

సిర్గాపూర్, డిసెంబర్ 4: కొతలయ్యాక వరి కొయ్యలను కాల్చొద్దని, దుక్కిలో కలియ దున్నాలని ఖేడ్ డివిజన్ వ్యవసాయాధికారి నూతన్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన సిర్గాపూర్‌లో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి కొయ్యలు కాల్చొద్దని రైతులకు సూచించారు. వరి కొయ్యలు కాల్చితే సేంద్రియ కార్బన్ తగ్గి భూమి సారం కోల్పోతుందన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

జహీరాబాద్, డిసెంబర్ 4: పౌష్టికాహారంతోనే బాలింతలు, గర్భిణులు ఆరోగ్యంగా ఉంటారని మండలంలోని మిర్జాపూర్(బి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నృపేన్ చక్రవర్తి అన్నారు. బుధవారం మండలంలోని హద్నూర్‌లో ఆరోగ్య ఉప కేంద్రాల్లో పరిసరాల శుభ్రత, ఆరోగ్య, పోషక విలువలపై అవగాహన కల్పించారు. ఏవైనా వ్యాధులు సోకితే ఆరోగ్య కేంద్రాలకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి నైనీషా, సిబ్బంది మల్లికార్జున్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో పంటల దిగుబడి

జహీరాబాద్, డిసెంబర్ 4: భూసార పరీక్షలతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని హైదరాబాద్‌లోని మల్లారెడ్డి ఉద్యానవన యూనివర్సిటీ విద్యార్థులు అన్నారు. బుధవారం మండలంలోని రంజోల్ గ్రామంలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆర్థికసాయం చేస్తున్న చైర్మన్ మల్లయ్య

అందోల్, డిసెంబర్ 4: అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి అందోల్-జోగిపేట మున్సిపల్ చైర్మన్, ఆయన కుమారులు ఆర్థికసాయం అందజేసి అండగా నిలిచారు. అందోల్‌కు చెందిన మల్లికార్జున్ కుమారుడు లుకేమియా వ్యాధితో బాధపడుతుండగా ఇప్పటివరకు రూ.15 లక్షలు ఖర్చు చేశారు. దీంతో వారి ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో చైర్మన్ మల్లయ్య, ఆయన కొడుకులు నాగరాజు, హరికృష్ణ, చంద్రశేఖర్ బుధవారం అందోల్‌కు వెళ్లి రూ.లక్షా 50 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్, శ్యాంపంతులు పాల్గొన్నారు.

ఇసుక లారీ పట్టివేత

నాగల్‌గిద్ద, డిసెంబర్ 4: కంది మండలం ఇస్మాల్‌ఖాన్ పేట నుంచి కర్ణాటక రాష్ట్రంలోని ఔరాద్‌కు అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని పట్టుకున్నట్లు ఎస్ఐ సాయిలు తెలిపారు. బుధవారం మండలంలోని మోర్గి చౌరస్తా వద్ద తనిఖీలు నిర్వహిస్తుండంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకొని తహసీల్దార్, మైనింగ్ అధికారులకు నివేదించినట్లు పేర్కొన్నారు.

మాడిన అన్నం.. కుళ్లిన కూరగాయలు

బీఆర్ఎస్ గురుకుల బాటలో బయటపడిన వైనం

- సంగారెడ్డిలోని గిరిజన గురుకుల లా కాలేజీని సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు
- అన్నం, కూరగాయలు బాగా లేకపోవడంపై ఆగ్రహం

సంగారెడ్డిలోని గిరిజన బాలుర రెసిడెన్షియల్ లా కాలేజీలో మాడిన అన్నాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతికిరణ్, భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీశ్, జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌నాయక్

సంగారెడ్డి, డిసెంబర్ 4(నమస్తే తెలంగాణ): సంగారెడ్డిలోని గిరిజన బాలుర రెసిడెన్షియల్ లా కాలేజీలో విద్యార్థులకు వడ్డించే అన్నం మాడిపోవడం, వంటల్లో కుళ్లిన కూరగాయలు వాడటంపై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌వీ గురుకుల బాటలో భాగంగా ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు చంటి క్రాంతికిరణ్, భూపాల్‌రెడ్డి బుధవారం సంగారెడ్డి రాజంపేటలోని గిరిజన బాలుర రెసిడెన్షియల్ లా కాలేజీని సందర్శించారు. బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీశ్, జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌నాయక్ ఎమ్మెల్యేలతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా కాలేజీ అంతా కలియతిరిగారు. కిచెన్, స్టోర్ రూమ్‌లు, కూరగాయలు, వంట సామగ్రిని పరిశీలించారు. కిచెన్ ఏరియాలో శుభ్రం లేకపోవటం, మధ్యాహ్న భోజనం మాడిపోవడంతో ప్రిన్సిపాల్ నిరీక్షన్‌రావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూరగాయలు, ఉల్లిపాయలు కుళ్లిపోయి ఉండటంతో అసహనం వ్యక్తం చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే చింతా

విద్యార్థులతో సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు. ఆహారం బాగా ఉండడంలేదని, బోధనా సిబ్బంది, కంప్యూటర్ల సమస్యలు ఉన్నట్లు విద్యార్థులు ఎమ్మెల్యేలకు వివరించారు. కాలేజీకి సొంతభవనం నిర్మించాలని, కాలేజీ ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం ఇంకా జీవో జారీ చేయలేదని, వెంటనే జీవో జారీ అయ్యేలా చూడాలన్నారు. విద్యార్థుల సమస్యలు విన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు. కాలేజీ సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపుతామన్నారు. మెనూ పాటించటంలేదని ఒక్కోసారి విద్యార్థులకు పచ్చడి పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. విద్యార్థులకు సరైన భోజనం పెట్టడం ప్రభుత్వం బాధ్యత అని మాజీ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి, ఆర్.వెంకటేశ్వర్లు, నాగరాజుగౌడ్, విష్ణు, శ్రవణ్‌రెడ్డి, శ్రీకాంత్, శ్రీహరి ఉన్నారు.

ఆడపిల్లలను చిన్నచూపు చూడొద్దు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మహిళా సాధికారిత కేంద్రం జిల్లా సమన్వయకర్త పల్లవి, తదితరులు

రాయికోడ్,డిసెంబర్ 4: కుటుంబం, సమాజంలో ఆడపిల్లలను చిన్నచూపు చూడొద్దని మహిళా సాధికారిత కేంద్రం జిల్లా సమన్వయకర్త పల్లవి అన్నారు. బుధవారం రాయికోడ్ కస్తూర్బాగాంధీ పాఠశాలలో బేటీ పడావో-బేటీ బచావో కార్యక్రమంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో బాల్యవివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమావేశంలో కేజీబీవీ ప్రిన్స్‌పాల్ దీపిక, రాయికోడ్, ఝరాసంగం మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ విజయలక్ష్మి, రాధ, స్థానిక అంగన్‌వాడీ టీచర్ సక్కుబాయి ఉన్నారు.

అడవులు, వన్యప్రాణులను కాపాడుకోవాలి

మాట్లాడుతున్న జహీరాబాద్ ఫారెస్ట్ రేంజ్ అధికారి సాలెహ అఫ్రోజ్

జహీరాబాద్, డిసెంబర్ 4: అడవులు, వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని జహీరాబాద్ ఫారెస్ట్ రేంజ్ అధికారి సాలెహ అఫ్రోజ్ అన్నారు. బుధవారం ఫారెస్టు రేంజ్ ఆధ్వర్యంలో వనదర్శన గిరి కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ పట్టణంలోని విద్యాభారతి విద్యార్థులు ఫారెస్టు రేంజ్ ఆవరణలోని అర్బన్ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అటవీ సంపద అంతరించిపోకుండా కాపాడుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు అర్బన్ ఫార్కులో పరిసరాలను తిలకించారు. అనంతరం ఫారెస్టు అధికారులు, విద్యార్థులు వనభోజనం చేశారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి దుర్గయ్య, విద్యాభారతి ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

కార్మికులను సన్మానిస్తున్న చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి, కమిషనర్ సంగారెడ్డి

రామచంద్రాపురం, డిసెంబర్ 4: పారిశుధ్య విభాగంలో బాగా పనిచేసిన కార్మికులను మున్సిపల్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సాయినాథ్, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి, కౌన్సిలర్లు సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. బుధవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుతో పాటు విద్యార్థులతో నృత్య ప్రదర్శన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏపీజీవీబీ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రూ.కోటి చెక్కు అందజేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ రాములుగౌడ్ పాల్గొన్నారు.

ముగిసిన కేసీఆర్ చలనచిత్ర ప్రదర్శన

గుమ్మడిదల, డిసెంబర్ 4: మండల కేంద్రమైన గుమ్మడిదల వెంకటేశ్వర థియేటర్‌లో మూడు రోజులపాటు కేసీఆర్ చలనచిత్రాన్ని విజయవంతంగా ప్రదర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి సొంతఖర్చులతో ప్రదర్శించబడిన కేసీఆర్ చలన చిత్రాన్ని ఉమ్మడి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో వీక్షించారని పేర్కొన్నారు. కేసీఆర్ చలన చిత్రాన్ని వీక్షించిన అభిమానులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

క్వారీ గుంతలోకి దిగి యువకుడి గల్లంతు

రవి (ఫైల్)

బొల్లారం, డిసెంబర్ 4: క్వారీ గుంతలో పడి యువకుడు గల్లంతైన ఘటన బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాజిపల్లి జీఎంఆర్ కాలనీ సమీపంలోని బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తి మండలం మంగళపర్తి గ్రామానికి చెందిన చిట్యాల రవి(24), అన్న చిట్యాల రఘు నాలుగు నెలల క్రితం జీఎంఆర్ కాలనీకి ఉపాధి కోసం వచ్చి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం ఇద్దరు స్నానానికని జీఎంఆర్ కాలనీ సమీపంలోని పెద్ద క్వారీ వద్దకు వెళ్లారు. అందులో దిగి స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు రవి నీటిలో పడి గల్లంతయ్యాడు. వెంటనే పోలీసులు గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బందిని రంగంలోకి దించి ముమ్మరంగా గాలింపు చేపట్టారు. కానీ రవి ఆచూకీ లభించలేదు. ఘటనపై బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సైబర్ నేరాలపై అవగాహన

జహీరాబాద్, డిసెంబర్ 4: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. బ్యాంకు అధికారులమని, రుణాలు ఇస్తామని వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మొద్దన్నారు.

గుమ్మడిదలలో..

గుమ్మడిదల, డిసెంబర్ 4:బొంతపల్లి పారిశ్రామికవాడలోని గ్రాన్యూవల్ ఇండియా పరిశ్రమ వద్ద కార్మికులకు గుమ్మడిదల ఎస్సై మహేశ్వర్‌రెడ్డి, పోలీసులు సుదర్శన్, రాజు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ఫోన్‌లకు వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దని సూచించారు.

సిర్గాపూర్‌లో..

సిర్గాపూర్, డిసెంబర్ 4: మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయని సిర్గాపూర్ ఎస్ఐ వెంకట్‌రెడ్డి అన్నారు. సిర్గాపూర్ కేజీబీవీలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

అప్రమత్తంగా ఉండాలి

కోహీర్, డిసెంబర్ 4: ఆన్‌లైన్‌లో అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ పట్టణ సీఐ శివలింగం సూచించారు. మండలంలోని పీచెర్యాగడి జడ్పీ ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టం, బ్యాడ్ టచ్, గుడ్ టచ్ గురించి వివరించారు.

బీఆర్ఎస్‌వీ నేతల గురుకులాల బాట

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

బొల్లారం, డిసెంబర్ 4: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీఆర్ఎస్‌వీ విద్యార్థి విభాగం నాయకులు బుధవారం జిన్నారం మండల కేంద్రంలోని గిరిజన గురుకులాన్ని సందర్శించారు. సౌకర్యాలు, వంటగది, పరిశుభ్రత, ఆహార నాణ్యత తదితర వాటిని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీశ్, జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌నాయక్, కమ్మెట చెన్నారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు మాణిక్‌యాదవ్, మండల అధ్యక్షుడు వరుణ్, ఉమ్మడి మండలాల సోషల్ మీడియా అధ్యక్షులు భీమ్రావు, ఫయాజ్, విద్యార్థి నాయకులు నిఖిల్ గౌడ్, అనిల్ కుమార్, నాని పాల్గొన్నారు.

ఒకే చోట ప్రభుత్వ కార్యాలయాలు

ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి దామోదర

చౌటకూర్, డిసెంబర్ 4: ప్రభుత్వ కార్యాలయాల కోసం పక్షం రోజుల్లోగా స్థలం సేకరించాలని మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. చౌటకూర్‌లో మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలకు అవసరమైన స్థలాన్ని బుధవారం పరిశీలించారు. కొత్త మండలానికి అవసరమైన తహసీల్, ఎంపీడీవో, ఎంఈవో, వ్యవసాయ శాఖ, పోలీస్ స్టేషన్, పీహెచ్‌సీ, ఎన్ఆర్ఈజీఎస్, ఐకేపీ, కస్తూర్బా పాఠశాల భవన నిర్మాణాలకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఆయా భవన నిర్మాణాలకు చౌటకూర్‌లో ప్రభుత్వ స్థలం అందుబాటులో లేదని, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూర్బా పాఠశాల భవనాలను సుల్తాన్‌పూర్ శివారులో జాతీయ రహదారి పక్కన నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.

7న ఆటోల బంద్‌కు పిలుపు

పోస్టర్‌ను ఆటోలకు అతికిస్తున్న ఆటో డ్రైవర్ల మండల అధ్యక్షుడు వెంకటేశ్

గుమ్మడిదల, డిసెంబర్ 4: రాష్ట్ర ప్రభుత్వం ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఉపాధి లేకుండా మహిళలకు ఉచిత బస్సు అని మోసం చేసిందని గుమ్మడిదల మండల ఆటో డ్రైవర్ల అసోసియేషన్ అధ్యక్షుడు గుండగళ్ల వెంకటేశ్ అన్నారు. ఈనెల 7న ఆటో, క్యాబ్‌డ్రైవర్ల జేఏసీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చిందన్నారు. బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంతోపాటు కానుకుంట, దోమడుగు తదితర ప్రాంతాల్లో ఆటోలకు పోస్టర్లు అతికించారు. టీయూసీఐ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ఉపాధ్యక్షుడు పసుల కృష్ణముదిరాజ్ పాల్గొన్నారు.

బాధితులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బాధితులను పరామర్శిస్తున్న ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్, డిసెంబర్ 4: మండల పరిధిలోని ఖానాపూర్ కే గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త నడిల్ల వెంకయ్య అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటికి రావడంతో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఉప్పరి బాలకిష్టయ్యసాగర్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి, ఉప్పరి బాల్‌రాజ్‌సాగర్, మోహన్‌సాగర్, నడిల్ల మోహన్, పండరిసాగర్,ప్రశాంత్‌సాగర్, బ్రహ్మం, కొర్ల విఠల్, పండరి, సాయిలుసాగర్ ఉన్నారు.

సీఆర్పీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

అందోల్ ఎంఆర్సీ వద్ద నిరసన తెలుపుతున్న సీఆర్పీలు

అందోల్, డిసెంబర్ 4: సీఆర్పీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెర్చవేర్చాలని లేకుంటే విడతల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని సీఆర్పీలు హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం అందోల్ మండల వనరుల కేంద్రం వద్ద నిరసన తెలిపారు. సీఆర్పీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా హామీ మాత్రం నెరవేర్చలేరన్నారు. 15 రోజుల్లో తమ సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె చేయడానికి వెనుకాడేది లేదన్నారు. ఈ విషయంపై విద్యాశాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సీఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, శంకరమ్మ, ఎంఐఎస్‌లు ఆనంద్, అంజనేయులు, పీటీఐలు నాగేందర్, శ్రీధర్, యాదయ్య, బాల్‌రాజ్, గంగారామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులా?

మాట్లాడుతున్న బీఆర్ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రావు

హత్నూర, డిసెంబర్ 4: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుపై కక్ష కట్టి సీఎం రేవంత్‌రెడ్డి కేసులు పెట్టడం సిగ్గుచేటని బీఆర్ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రావు ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సమైఖ్య రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఎదురించి కేసులకు భయపడకుండా పోరాడిన హరీశ్‌రావు తెలంగాణ సాధించాక రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నడిపించడంలో ఎంతో కృషి చేశారన్నారు. అధికారం కోసం ఆచరణలో సాధ్యంకాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారం చేపట్టాక హామీలను విస్మరించిందన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్న హరీశ్‌రావుపై బెదిరింపులకు పాల్పడుతూ అక్రమ కేసులు పెడుతున్నారని, అలాంటి కేసులకు భయపడే ప్రసక్తేలేదన్నారు. హరీశ్‌రావు జోలికివస్తే సహించేదిలేదని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కు ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో నాయకులు నగేశ్, దశరథ పాల్గొన్నారు.

ఏశుసంపద వృద్ధికి కృషి చేయాలి

పశువైద్య శిబిరంలో ఉమ్మడి జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యనిర్వహణాధికారి

సిర్గాపూర్, డిసెంబర్ 4: నాణ్యమైన పశుసంపద వృద్ధికి కృషి చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యనిర్వహణాధికారి డాక్టర్ రాంజీ అన్నారు. బుధవారం మండలంలోని కడ్పల్ గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ నిర్ధారణతో పశుసంపద పెంపునకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ జస్సీ కాంత్రి, గోపాలమిత్ర సూపర్‌వైజర్ తుక్కారెడ్డి, గోపాల మిత్రలు మల్లేశం, నారాయణ, సాయిలు, సంతోష్ ఉన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

స్వయం సహాయక సంఘాల మహిళలకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

బొల్లారం, డిసెంబర్ 4: స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం బొల్లారం మున్సిపాలిటీలో ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో నాలుగు మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.50 లక్షల చెక్కును మున్సిపల్ చైర్‌పర్సన్ రోజాబాల్ రెడ్డితో కలిసి అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ మంగతాయారు, మేనేజర్ మల్లికార్జున్, ఆర్వో నర్సింలు, కౌన్సిలర్లు చంద్రారెడ్డి, పొదుపు సంఘాల మహిళలు, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో

అల్లోల్ మైనారిటీ గురుకులంలో భోజనాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రాంరెడ్డి

జహీరాబాద్, డిసెంబర్ 4: జహీరాబాద్ మండలంలోని అల్లోన్ శివారులోని మైనార్టీ గురుకుల కళాశాల, పాఠశాలను బుధవారం జహీరాబాద్ ఆర్డీవో రాంరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల, పాఠశాలలోని తరగతి, విశ్రాంతి గదులు, వంటశాల, స్టోర్‌రూమ్‌లను తనిఖీ చేశారు. నాణ్యమైన భోజనం, పరిసరాల శుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం గురించి తగు సూచనలు, సలహాలు ఇశారు. రోజువారి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. కళాశాల, పాఠశాల పరిసరాల్లో పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం లేకుండా శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాలు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి భిక్షపతి, తహసీల్దార్ రవీందర్, మండల అభివృద్ధి అధికారి మహేందర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

వన్యప్రాణి వారోత్సవాల ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

బొల్లారం, డిసెంబర్ 4: వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ షాహినా తరుణ్ణం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్